కథానిక:

# సెక్సువిజ్ఞానం

శ్రీ భమిడిపాటి వెంకటరావు

సీను వాళ్ళవూరు హైస్కూల్లో ఫస్టు ఫారం చదువుకొనే రోజుల్లో అతని యింటికి ఎదురుగుండా ఒక సూపరువైజరుగారు రుండేవారు. ఆయన కుమార్తె శ్రీలక్ష్మి కూడ ఆ హైస్కూల్లోనే 5 వ క్లాసు చదువుతూండేది. అమ్మాయి అప్పట్లో చిన్నపిల్లకటంచేత పరికిణీలు, గౌన్లు తొడుగుకొని బడికి వచ్చేది. సీనుకూడ అప్పుడు చిన్న ఫేంట్లు అర్ధచేతుల లాల్చీలు తొడుగుకొనేవాడు. సీను, లక్ష్మి ఇద్దరూ అందమైనవాళ్ళే, వారిద్దరూ కలిసి కాకపోయినా ఒకేసారి బడికి వెళ్ళేవారు. సీను అమాయకంగా లక్ష్మిని నాకిచ్చి వాళ్ళమ్మ పెండ్లిచేస్తానన్నది 'అనేవాడు. ఎప్పుడైనా సీను అమ్మ లక్ష్మితో మా అబ్బాయిని పెళ్లిచేసుకుంటావా'అని అడిగితే ఆ అమ్మాయి అమాయకంగా నవ్విన రోజులుకూడ లేకపోలేదు.

ఆ సంవత్సరం వేసంకాలంలో లక్ష్మి వాళ్లనాన్నకు హిమగిరి బదిలీ అయింది. చాలాకాలంవరకు లక్ష్మి అతని జ్ఞాపకపథమునుండి తప్పింది. ఈ మధ్యకాలంలో ఎప్పుడూ అతను లక్ష్మిని తలచలేదు. కారణం అతనిబాల్యములోని అనుభూతులు అమాయకవాతావరణానికి సంబంధించినవి కాబట్టి.

ఈసంవత్సరం సీను అదే హైస్కూల్లో ఫైనలు పరీక్షకు కూర్చున్నాడు. మనిషి కూడ కొంచెం పొడవుగాను, బలంగాను తయారయ్యేడు. అప్పుడే అతనిలో యువక చిహ్నాలు కనిపిస్తున్నాయి. ఈ మధ్య అతను పత్రికలు, నవల్సుకూడ చదువుతున్నాడు. సెక్సుపత్రికలంటే అతనికి ప్రత్యేకాభిమానము.

ఒకనాడు అతను ఏదో పత్రికలోని ఒక కథ చదివేడు. చిన్నప్పుడు క్లాసు మేట్సు అయిన ఇద్దరు యువతీ, యువకులు ఒక రైల్వే కంపార్టిమెంటులో కలిసికుంటారు. మాటల సందర్భంలో 'తన భర్త కావలసినంత ఆస్తివదలి పరలోకయాత్ర చేసేడని చెపుతుంది. కొంతసేపు యిద్దరూ మనసిచ్చి మాట్లాడుకుంటారు. తరువాత యువతి, యువకుని తన ఊరు రమ్మని ఆహ్వానిస్తుంది. యువకుడు అంగీకరిస్తాడు. ఇద్దరూ యువతి ఊరువద్ద నున్న స్టేషనులో దిగుతారు. తరువాత ఒకనాడు వారిద్దరూ టాకీసులో ఒకరిప్రక్క నొకరు కూర్చునిపోతూంటే ఆ కథారచయిత చూసి తాను చూసినవి పాఠకులకు బహూకరిస్తున్నానని ఉపసంహరించుకొంటాడు."

ఈ కథ చదివితే అతనికి చిన్నప్పటి లక్ష్మి జ్ఞాపకం వచ్చింది-ఇప్పుడామె ఎక్కడుంది? ఎలాగుంటుంది? ఎంత పొడవుంటుంది? ఆమెకు పెండ్లి అయిందా? తానింకా జ్ఞాపకం ఉంటాడా? భర్త.

ఈ విధంగా ఆలోచిస్తూంటే అంతరాయంగా వాళ్లమ్మ "ఒరే సీనూ మన ప్రక్క సందులోని గురునాథంగారింట్లో ఏమైనా ఖాళీలున్నాయేమో కనుక్కోనిరా?" అని చెప్పింది.

సీను అడిగేడు "ఇల్లెవరికమ్మా?" అని.

"వారికేరా? మన యింటికి ఇదివరకు ఎదురుగాఉన్న సూపరువైజరుగారికి. వారికి మళ్లీ ఈ వూరు బదలీ అయిందిట. అతని భార్య పాతస్నేహాన్ని పురస్కరించుకొని నా చేరికలో ఎక్కడైనా ఇల్లు చూడమని రాశేరు" అని చెప్పింది వాళ్లమ్మ.

సూపరువైజరుగారంటే నిర్ఘాంతపోయి అనుమాననివృత్తికోసం అడిగేడు "అంటే లక్ష్మివాళ్లనాన్నే కదా అమ్మా" అని. మళ్లీ పొరపాటుపడ్డవాడికి మల్లే నోరు నొక్కుకొన్నాడు.

"వాళ్లేరా అబ్బీ అప్పుడే మరచిపోయేవా?" అంది.

"అన్నట్లు మన ప్రక్కయింటి ప్రక్కయింట్లోనివారు ఈ వేళ ఖాళీచేస్తున్నారు కాదమ్మా, ఆ యిల్లు కనుక్కోనిరానా?" అన్నాడు.

"బాగా జ్ఞాపకం చేశేవు. మన యింటిప్రక్కనుంటే తరచు కష్టసుఖాలు మాట్లాడుకోవచ్చు. వాళ్ళ ఆడవాళ్లు చాల మంచివారుకూడాను. పోయి త్వరగా కనుక్కోనిరా?"

సీను ఒక్క గెంతులో పైకి దాటేడు.

## 2

ఆ వేళ సీను, మిత్రుడు రామారావుకోసం చూస్తూ తనవీధిఅరుగుమీద కూర్చొన్నాడు. అప్పుడే మేడదిగి వచ్చి, తన యింట్లోకి ఒక అందమైన యువతి చిన్న పిల్లను నడిపించుకొని వెళ్లుతున్నాది. మంచి చీర, నిడుపాటి ఉంగరాల కురులు అవీని! ఆ అమ్మాయిని తానిదివరకెక్కడో చూసినట్లుంది. కాని జ్ఞాపకం రాలేదు. ఆ వేళ సాయంత్రం యింటికి వచ్చేక తల్లి నడిగేడు. "ఆ అమ్మాయెవర"ని.

"అప్పుడే మరచిపోయేవుట్రా ఆ పెద్ద పిల్ల శ్రీలక్ష్మి. సూపరువైజరుగారి పెద్దమ్మాయి, రెండవది వాళ్ల చెల్లెలు." చెప్పింది.

వెంటనే మేడమీదకు వెళ్లి మంచి బట్టలు వేసుకొని చిత్తుగా ముస్తాబై సూపరువైజరుగారి యింటివైపు బయలుదేరేడు. ఆ అమ్మాయి చిన్నపిల్లను ఆడిస్తూ యితన్ని చూసి మొఖము అటు తిప్పింది. సీను గమన వేగాన్ని తగ్గించి పోజు మార్చి మళ్లీ చూసేడు. ఈసారి ఆ అమ్మాయి పెడమొగం పెట్టలేదు. చూపులతోటే సీను ఆ కొద్ది చోటు అతిక్రమించేడు. సీను తిరుగు ప్రయాణంలోకూడ ఆమెవేపు అదోలా చూసేడు. ఆమెనుంచికూడ జబాబు ముట్టిందని భావించుకొన్నాడు. ఆ మరునాటి నుంచి అతనికి వీలయినప్పుడల్లా కార్యక్రమ మదే!

ఒకనాడు అతను భోంచేస్తూంటే ప్రక్కింటి మీనాక్షి మజ్జిగకు వచ్చి వాళ్లమ్మను లక్ష్మికి పెళ్లి అయిందా అని అడిగింది. సీను జబాబుకు చెవులు నిక్కబొడుచుకొని వాళ్ళమ్మవేపు చూసేడు.

నిరుడేడు అయిందిటండి. లక్ష్మిభర్తకు పట్నంలో 300 రూపాయిలు జీతంఅంట" అని చెప్పింది. మీనాక్షి "దేనికేనా పెట్టి పుట్టాలమ్మా పురుషుని అదృష్టం స్త్రీ పూర్వజన్మసుకృతాలమీద ఆధారపడి ఉంటుంది. లక్ష్మి క్రిందటి జన్మలో బంగారుపూవులతో పూజ చేసిందేమో. ఎవరు చూసొచ్చేరు" అని నిష్కర్షించింది.

సీను నోటినుండి పిడచ జారింది. అన్నం సయించటంలేదు. వాళ్లమ్మ చూసి "ఏమిరా బాబూ తిండి తినలేకపోతున్నావు"అని అడిగింది. వంట్లో బాగులేదన్నాడు. అయితే వదిలేయ్. బలవంతంగా తినకు. అటూయిటూ తిరగక మేడమీద కుదురుగాకూర్చో; కాఫీచేసి పైకి పంపిస్తా"

నని చెప్పింది వాళ్లమ్మ. బడిగంటలు వినిన విద్యార్థిలాగ సీను వాళ్లమ్మ నురినుండి తప్పుకొని మేడెక్కేడు.

శ్రీ లక్ష్మికి పెండ్లి అయిందా? మరి భర్త వుంటే తనవేపు చూస్తున్నా దేం? అమ్మ అబద్ధం చెప్పిందా? చెప్పదే. కాగా ప్రక్కింటి మీనాక్షితో పరాయిపిల్ల-శ్రీ లక్ష్మిగురించి వేళాకోళంగా చెబుతుందా? శ్రీ లక్ష్మి భర్త 300 రూపాయిల జీతగాడా? తనో! యింకా పెళ్లవన్వాలు వైనతే. అతని కేదో జ్ఞాపకంవచ్చి మళ్లీ పాతపెన్నకథలు తిరగేసేడు. పెండ్లి అయినవారుకూడా కొన్ని సందర్భములలో పక్కదారులు తొక్కుతారు అని కథానికలలో! అదృష్టవశాత్తు శ్రీ లక్ష్మి కూడ పై శ్రేణికి చెందకూడదూ?

ఏక విరామం లేకుండా ఆ అమ్మాయి యింటివేపుగా తిరుగుతోనే ఉన్నాడు. ఆ అమ్మాయి ఇతన్ని వింతగా చూస్తూవుంది. ఆ చూపుల్ని బట్టి శ్రీ లక్ష్మి తన్ను ప్రేమిస్తున్నట్లు భావించుకొన్నాడు. అతని ప్రేమ ఆస్కారము, ప్రదేశము జరుక్కోవలసిన ఘట్టం వరకూ కూడ వచ్చింది.


## 3

'కాశీనాథ మహారాజుగారు జట్కా మీద కెంపు వేసేరు. మరి మూడు రోజుల వరకూ రారు? అని సీను బంట్రోతు మల్లన్నద్వారా తెలుసుకొన్నాడు. రాజుని కాయడాన్కి మరి మంత్రి లేడు. కాగా ఏనుగు, బంటుమాత్రమే మిగిలేరు. మెల్లిగా ఈ ఏనుగు, బంటును తప్పించుకొని తన మంత్రిని ముందుకు త్రోసి 'త్రోసిరాజు ఆటకట్టు' అంటే యింక ఆట కట్టడి పోవలసిందే. ఉపాయాన్వేషణకోసం తన రూములో కూచొని ఆలోచిస్తున్నాడు. ప్రక్కగదినుండి రెండు గొంతుకలు వినిపిస్తున్నాయ్. ఒకటి వాళ్ల అమ్మది. రెండవది లక్ష్మిఅమ్మది. లక్ష్మి అమ్మ అడుగుతున్నాది. "ఈ వేళ మా ఆయన కేంపు వెళ్లేరు. సినీమాకు వెళదామా?" సీను అమ్మ "వెళదాం. మీ లక్ష్మికూడా వస్తుందా?" అని అడిగింది.

"ఊహూ, ఒంట్లో బాగులేదట. రానంది. వాళ్లు చెన్నపట్నంలో చూసేరుట. ఇంటి దగ్గిర ఎవరూ లేరు. పైగా ఈ రోజుల్లో కేవలము బంట్రోతుల్ని నమ్మి పూర్తిగా ఊరుకోకూడదు." అని చెప్పింది.

తరవాత సీనుఅమ్మ అతని గదివగ్గరకు వచ్చి మేము సినిమాకు వెళుతున్నాం. నేను వచ్చేవరకూ ఉంటావా? లేక అన్నం పెట్టుకుతింటావా?" అని అడిగింది. సీను "ఊ"అని ఊరుకున్నాడు. తొందరలో ఈ 'ఊ'కు అర్థం ఆమె అడగలేదు. వాళ్లు నిష్క్రమించేరు.

ముందుగా మల్లన్నద్వారా ఒక ప్రేమలేఖ పంపిద్దామనుకున్నాడు. కాని బాగా జ్ఞాపకంవచ్చింది. తా నిదివరకు చదివిన ఒక ప్రేమకథలో ప్రేయసీ ప్రియు లిద్దరూ ఒక బంట్రోతుద్వారా ఒకరి కొకరు ప్రేమలేఖలు పంపించుకుంటారు. బంట్రోతు వాటిని బట్వాడా చేసినట్లే నటించి అవకాశం చిక్కగానే ఆ యువతిని పొందగోరి ఆమెతో తన దాహం తీర్చమంటాడు. ఆ యువతి నిర్ఘాంతపోయి తన తండ్రితో చెబుతానని బెదిరిస్తుంది. దానికి వాడు జంకక తన జేబులోని ప్రేమలేఖలు తీసి తన కొప్పుకోకపోతే అందరికీ "టాముటాము" కొడతానని భయపెట్టి ఆమెతో తన అవసరం తీర్చుకొంటాడు. ఈ కథ చదివిన సీను మల్లన్న



ద్వారా బట్వాడాపద్ధతి అవలంబించలేదు.

బాగా ముస్తాబై క్రిందికి దిగి వెళ్లేసరికల్లా బాగా చీకటిపడింది. సూపరుస్సైజరుగారి వీధి అరుగుమీద మల్లన్న కునుకుపాట్లు పడుతున్నాడు. సీను పాడిని తట్టి మా అమ్మ మీ అమ్మగారు కలిసి సినీమా కెళ్లేరు. లైటు పట్టుకొని నిన్ను హాలుదగ్గరకు రమ్మన్నారు అని చెప్పి ప్రక్కసందులోకి వెళ్లేడు. మల్లన్న సమయం దొరికిందే చాలు ననుకొని బయలుదేరేడు. వీడూ అలా పోగానే ప్రక్కసందునుంచి వచ్చి సూపరుస్సైజరుగారింట్లో దూరేడు. శ్రీ లక్ష్మి మంచంమీద కూచొని లేసు అల్లుతున్నది.

ఇతన్ని చూసి లేచి నిలబడి అడిగింది "ఎవరు మీరు?"

"నేను నేనే. మరచిపోయేవా?"

"లేదు. రోజూ నావేపు వికారంగా చూస్తూఉంటావు నీవే కదూ?"

"క్రొత్తగా మాట్లాడుతున్నావ్! నేను చిన్నప్పుడు నీతో బడికి వచ్చేవాడినికదూ! నన్ను సీను అంటారు జ్ఞాపకం ఉందా?"



"సరేలే ఎందుకు వచ్చేవ్?"

"నీకోసరం!"

"నాకోసరమా! ఎందుకు?"

"నువ్వు కావాలి!"

"నేనా!"

"అవును."

"ఎందుకు?"

నోరు పిడచ కట్టుకుపోయింది. ఈ 'ఎందుకు'కు ఏ విధంగా సమాధానం చెప్పాలి ఆలోచిస్తున్నాడు. నా భాష, నా బాధ యింకా ఈమె గుర్తించలేదేమో! బహుశా శ్రీలక్ష్మి సెక్సుకథలు చదివుండదు. ఎంత పొరపాటు? ఆలోచిస్తున్నాడు.

శ్రీలక్ష్మి కోపంగా "ఏమి టాలోచిస్తున్నావ్?"

జబాబు రాలేదు. మళ్లీ ప్రశ్న "ఆలోచించుకోకుండా నే వచ్చేవా?"

ఈసారి సీను ప్లేటు మార్చేడు. సూటిగా ప్రశ్నించేడు.

"నీ భర్త బాగుంటాడా?"

"ఏదో నీకంటె కొంచెం నయం త్రసీ. ఆయన గురించి నీ కెందుకు?"

ఈ దెబ్బతో బాగా క్రుంగిపోయేడు. అయినా ఆయనలోని సెక్సుసాహిత్యం అతన్ని ప్రోత్సహించి తిరిగి ప్రశ్న లడిగేలా చేయగలిగింది.

"నీభర్తకు మానవత్వం ఉందా?"

"మానవత్వం అంటే నీలాటిది లేదు. ఏదో సాంసారికంగాను ఘరానాగాను, మనిషేందుకు మాత్రం ఉంది." నీ కిలాంటి ప్రశ్నలు వెయ్యవలసిన అవసరం ఏమొచ్చింది!"

"ఏమీ లేదు. నీ నాఫ్రల్ని బట్టే నీ భర్తతో నీ కనసరమైన ఏదో లోపముంటే తీరాలని తెలుసుకోవాలా. అందుగురించే అడుగుతున్నాను. కాని నీ భర్త రోజూ క్రెహ్‌తోటే మొఖం కడుగుతాడా?" అని అడిగేడు.

"దేవుని దయవల్ల నాభర్తలో యింత వరకూ ఏవిధమైన లోపమూ లేదు. చిలకా గోరింకల్లా ఉంది మాదాంపత్యం. చూస్తూవుంటే నీకు పిచ్చిపట్టినట్లుంది. అయినా నాభర్త లోపం నీకెందుకు?"

"శ్రీ లక్ష్మీ నిన్ను నేను ప్రేమించేను. యింకా ప్రేమిస్తున్నాను. అందుకని".

"మా అమ్మ నాన్నకూడ నన్ను బాగా ప్రేమిస్తున్నారు. అయితే వా రెప్పుడూ యిలాంటి ప్రశ్న లడగలేదు."

(19-వ పేజీ చూడండి)

'అనవసరంగా సీతను యేడిపిస్తున్నావ్!' పశువులాగా ప్రవర్తిస్తున్నావ్ హృదయం లేదూ? మనుష్యుడివి కాదూ?' అంతర్వాణి ముల్లుకర్రతో అతణ్ణి పొడుస్తున్నట్లుంది... ఇంతకీ సీతచేసిన తప్పేమిటి?' సూటిగా ప్రశ్నించింది అంతరాత్మ...

సమాధానం లేదు!..అవును సీత యేం చేసింది? తానే అనవసరంగా ఆమెను బాధించాడు...ఆమెచేసిన పొరబాటేమీ లేదు...లేనిపోని అభిమానంతో - పశుత్వాన్ని గుర్తుకుతెచ్చే నీచభావాలతో— అర్థంలేని కరుడుగట్టిన పురాతనపు పుచ్చు ఆలోచనలతో - హృదయం లేకుండా ప్రవర్తించాడు తను!...తనను సీత యెంత ప్రేమిస్తున్నదో తనకి తెలీదూ? అటువంటి తన సీత - తన కళ్లముందు - దిక్కులేని దానిలాగా రోదిస్తూంటే శిలావిగ్రహంలా చూస్తూ ఊరుకుంటున్నాడు తాను. 'ఛీ! పశువా!...నీ హృదయంలో ప్రకాశించే ప్రేమజ్యోతిని చూడు! ఆ కాంతిలో సీత మూర్తిని తిలకించు! ఆమెను ఆరాధించు! ఆమె నీ దేవతా మూర్తి!...'

నారాయణ కళ్లు చెమర్చినయ్...అశ్రుధారలు అంతులేకుండా ప్రవహిస్తున్నయ్.. ఇక ఉండలేకపోయాడు.

వెంటనే లేచి సీతదగ్గిరికి వెళ్ళాడు... కింద - చాపయినా లేకుండా - పడుకుని ఉన్నది సీత...కూచున్నాడు...తొడమీద సీత తల ఉంచుకొని ముంగురుల్ని చేత్తో సవరిస్తూ 'సీతా!...నన్ను క్షమించవ్?' అన్నాడు కర్థదస్వరంతో. కళ్లు తెరిచింది సీత..భర్త కళ్లల్లో చూసింది...నీళ్లతో తడిసిపోయిన అతని కళ్లను తుడిచింది—చిరునవ్వుతో!

'నన్ను క్షమించవ్! సీతా?' మళ్లీ అదే ప్రశ్న వేశాడతను!

'తప్పు! మీరే నన్ను క్షమించాలి!' అంది సీత, అతని వక్షంలో మొహం దాచుకుంటూ!

'సీతా!......నా హృదయాధిదేవతా!' అన్నాడు నారాయణ ఆమె నుదురును పెదవులతో చుంబిస్తూ!

చీకట్లు విరజిమ్మే ఆకాశంలో అప్పుడే చంద్రోదయమైంది...... ★

## సెక్సు విజ్ఞానం

(9 వ-పేజీ తరువాయి)

"వారి ప్రేమ వేరు. నా ప్రేమ వేరు. ఒక్క విషయానికి నిజం చెప్పు పోనీ. నీ భర్త ఏ జబ్బుచేతైనా బాధపడుతున్నాడా?"

"లేదు. అథమం ఆయనకు నీలాటి కామజ్వరం కూడ రాలేదు."

"ఏం కోరిక లేకుండానే నువ్వు నావేపు రోజూ అదోలా చూస్తూన్నావా? మా సాహిత్యాల సిద్ధాంతం ప్రకారం నీభర్తలో ఏదో లోపం ఉండి తీరాలి. అదే నువ్వు దాస్తున్నావ్. దీనివల్ల నా ఒక్కడికే కాకుండ సాహిత్యానికే అవమానం తలపెడదామని చూస్తున్నావ్. నేను పూరుకొన్నా మా సాహిత్యం క్షమించదు. పోనీ దీనికేనా నిజం చెప్పు. నీ భర్తకేమైనా అంగలోపముందా?"

"ఏమిటీ వాగుడు. నిక్షేపంలా అతడు ఉద్యోగం చేసుకుంటూ ఉంటే మధ్య నీపోరేమిటి? నీవేపు చూసినంతమాత్రాన్న నిన్ను ప్రేమించినట్లే? ఆదిలో నీ వెకిలి చూపులు చూసేను. తరువాత పిచ్చిగా తయారయ్యావ్. నీకు బుద్ధి చెబుదామని చాలా రోజులపట్టి అనుకొన్నాను. యింకా వాగేవంటే దొంగవని పోలీసులకో, పిచ్చివాడివని పిచ్చి ఆసుపత్రికో ఒప్పచెబుతా" అన్నది తీక్షణంగా.

"శ్రీలక్ష్మి మన మిద్దరమూ బాల్యమిత్రులము, తెలుసా?"

"అందుకనే ముందుగా నెమ్మదిగా చెప్పేను. హద్దు మీరితే—"

"శ్రీలక్ష్మి నిన్ను నేను ప్రేమిస్తున్నా?"

"మళ్లీ మొదటి కొస్తున్నావ్. పెళ్లిఅయి భర్తతోనున్న నన్ను ప్రేమించటమేమిటయ్యా! త్వరలో నేను మాతృస్థానం కూడ పొందగలుగుతున్నాను. ఇంక వెళ్ళు. మరెప్పుడూ అన్యస్త్రీవేపు చూడకు. వెళతావా? వెళ్లవా?" అని అడిగింది తీక్షణంగా.

సీను ఒక అసహ్యపైన వేస్తూ "సెక్సు కథలు నీవు చదవలేదూ" అని అడిగేడు జాలిగా.

"ఇంతవరకూ ఆ గ్రహచారం రాలేదు"

"మా సాహిత్యం?"

"అదీ, నువ్వూ కలిసి గంగలో పడండి. ఎవడికొక్కావాలి. ఇకనైనా వెళతావా? దేహశుద్ధి కావాలా?"

ఆ రాత్రి సీను కల గంటాడు. కలలో పెద్ద సుడిగాలి వీస్తుంది. తన టేబిలుమీద నున్న సెక్సు పత్రికలన్నీ ఎగిరిపోతాయ్. వాటిని ఏరితేవడానికి వాటితోపాటు పరుగెడతాడు. కాగితాలు ఎక్కడవాలితే తనూ అక్కడ వాలతాడు. శ్రమతో ఒళ్లంతా నొప్పి పుడుతుంది. ఈ విధంగా ఆరాత్రంతా బాధపడతాడు. చివరకవి మునిసిపలు చెత్తడబ్బాలో శరణు పొందుతాయి. ★


శ్రీ అంబాళ్

ఆఫీసరస్ నస్యము




శ్రీ అంబాళ్ అండు కంపెని,

తపాలు పెట్టె నెం. 8. మదరాసు.